శిరీష్ కళ్ళెగరేశాడు. రామానందం ఎలా చని పోయాడో పోస్ట్‌మార్టం రిపోర్ట్ వస్తేనే కాని తాను ముందుకు వెళ్ళలేడు. ఒక స్పష్టమైన నిర్ణయానికి రాలేడు.

జయ్రపదాదేవి దగ్గర, డా.పరాత్పరం వద్ద సెలవు పుచ్చుకుని బయటకు కదిలాడు. డాట్సన్ కారు బయలు దేరింది.

"అతడికి అంత సమాచారం నిన్ను ఎవరిమ్మా న్నారు?" అడిగాడు డా.పరాత్పరం.

"మామూలు సమాచారమే. బయట ఎవరి నోటనో వేసే కంటె మనమే ముందు ఆ సమాచారం యిస్తే మంచిదని తోచింది." అంది ఆమె.

"అవును। అందుకే నేను కూడా కాస్త ఎక్కువే సమాచారం చెప్ప వలసి వచ్చింది."

"ఇతడిని యిన్స్యూరెన్స్ కంపెనీ వాళ్ళు పంపా రేమో!"

"కాదు. ముకుందం తీసుకు వచ్చాడు."

"ఏం? అతడి తండ్రి మరణం అంత సస్పెన్స్ కలిగించిందా?"

"ఎవడు వచ్చినా ఏం చేస్తాడు గుండె జబ్బుతో పోయినవాడికి?"

"వాప చుట్టలాగా ఎందుకు పడ్డాడు?"

"మనకు అక్కరలేని విషయాలు..." డాక్టర్ పరా త్పరం మాటలు ఆపేశాడు. గుమ్మం వద్ద శిరీష్ ప్రత్యక్షమయ్యాడు.

"క్షమించాలి. ఇంగ్లీషు నవల బల్ల మీద మరచి పోయాను" అన్నాడు శిరీష్ బల్లను సమీపించి.

బల్లమీద ఇంగ్లీషు నవల వుంది. శిరీష్ నవల అంది పుచ్చుకుని వాళ్ళకు కృతజ్ఞతలు చెప్పుకుని వెళ్లిపోయాడు.

జయప్రదాదేవీ, డా.పరాత్పరం మొహాలు చూసు కున్నారు.

## 4

"సారథీ! నువ్వు డా.పరాత్పరాన్ని వెంటాడు. రామానందం మూడో తేదీరాత్రి మరణించాడు. మూడో తేదీ రాత్రి పరాత్పరం ఎక్కడ వున్నాడో, అతడి అలవాట్లు ఏమిటి - ఈ విషయాలు తెలుసుకో." అన్నాడు శిరీష్.

సారథి తలూపాడు.

శిరీష్ మరోసారి చేతిలో వున్న కాగితాలు తిరగ వేశాడు. రామానందం మరణం గురించి కుమార్ పంపించిన పోస్ట్ మార్టం రిపోర్టే అది. రామానందంది సహజమరణం కాదు. పొటాషియం సైనెడ్ అతని శరీరంలో ప్రవేశపెట్టారు. జీర్ణకోశం లీవర్ ఎర్ర బడ్డాయి. వాటిని ఎర్రగా కంది పోయే లాగా చేసే శక్తి ఒక్క పొటాషియం సైనెడ్‌కి మాత్రమే వుంది. అంతే కాదు పొటాషియం సైనెడ్ ప్రయోగంలో మరణించిన వ్యక్తి ప్రాథమిక పరీక్షలో గుండె జబ్బుతో పోయిన వ్యక్తి లక్షణాలు కలిగి వుంటాడు. హత్య మూడో తేదీ రాత్రి 8 గం- తెల్లవారు జామున రెండు గంటలకూ మధ్య జరిగి వుండాలి అని పోలీస్ సర్జన్ అభిప్రాయ పడ్డాడు. తెల్లవారితే నాలుగో తారీఖు అన్నమాట!

శవం రైతుకు కనిపించింది అర్ధరాత్రి ప్రాంతంలో కాబట్టి, ఆ రాత్రి 8-12 గంటల మధ్య రామానందం మరణించి వుండాలి.

సారథి మెల్లగా దగ్గాడు.

"చెప్పు సారథీ!" అన్నాడు శిరీష్.

"రామానందం చావుకు లాగానే శంకరరావూ మరణించాడేమో!"

"కావచ్చు. కాని అది పదిహేను రోజుల క్రితం నాటి మాట! పైగా శంకరరావు శవాన్ని దహనం చేశారట! అందువలన అది కేవలం వూహ మీద తేలవలసినదే!"

"జయప్రదాదేవికి పరాత్పరంతో అక్రమ సంబంధం వుందా?"

"ఆమె వయసులో వుంది. కేవలం డబ్బు ఒక్కటే ఆమెలో రగిలే యవ్వనానికి మందు కాదు. పరాత్పరం ఆమెకు బాగా అండగా వున్నాడు. పైగా పది లక్షల రూపాయిలతో వచ్చిన పడుచు పిల్ల ఎవరికి చేదు?"

సారథి మెల్లిగా లేచాడు. "నేను వెళ్లి వస్తాన్సార్" అన్నాడు.

"సారథీ! ఏమరుపాటు పనికి రాదు. అవతలి వ్యక్తి పొటాషియం సైనెడ్ ప్రయోగించడానికి వెనుకంజ వేయడు!"

సారథి తలూపి బయటకు నడిచాడు. డిటెక్టివ్ శిరీష్ నడుచుకుంటూ ముకుందం యింటికి వచ్చాడు. ముకుందం అతడిని సాదరంగా లోపలకు తీసుకు వెళ్ళాడు.

"ముకుందం! మీ నాన్నగారు పాలసీలు యిప్పించే వారు.. ఆ వివరాలు నాకు కావాలి!" అన్నాడు శిరీష్.

ముకుందం తలూపి గదిలోకి వెళ్ళి ఫైల్సు తీసుకు వచ్చాడు. శిరీష్ వాటిని ముందు వేసుకుని తిరగవేయ సాగాడు. శంకరరావు పాలసీ వివరాలు దొరికాయి. శంకరరావు పది లక్షల రూపాయిలకు పాలసీ తీసుకు న్నాడు. నెలనెలా వాయిదాలు కట్టే పద్ధతి మీద నాలుగు వాయిదాలు మాత్రమే కట్టాడు. తర్వాత రిస్క్ ఎదురై యింది. పది లక్షల రూపాయిలు భీమా కంపెనీ చెల్లించింది. డా.పరాత్పరం యిచ్చిన మెడికల్ సర్టిఫి కేటు ట్రూకాపీ వుంది. దానిలో సాక్షిసంతకాలలో ఒక సంతకం రామానందానిది. రెండో సంతకం అర్థంకా లేదు.

శిరీష్ ఆ సంతకం గురించి ముకుందాన్ని అడిగాడు. "ఆ సంతకం లెఫ్టినెంట్ జేసుదాస్‌ది సార్!" అన్నాడు ముకుందం.

## 5

"సార్! మూడో తేదీ రాత్రి డాక్టర్ పరాత్పరం, లెఫ్టినెంట్ జేసుదాస్ కలసి ఈ గ్రామంలోనే పరాత్పరం యింట్లో గడిపారు. ఇద్దరూ ఆ రాత్రి మందుపార్టీలో తలమునకలుగా వున్నారని తెలిసింది." అన్నాడు సారథి.

శిరీష్ తలూపి, "జేసుదాస్ చిరునామా తెలుసు కున్నావా?" అన్నాడు. సారథి కాగితం ముక్క అందిం

• కాలమ్ మిటని కథ •

"ఒరేయ్ సుబ్బారావు పందెం. నే చెప్పిన పని నువ్వు చెయ్యలేవని" అన్నాను.

"ఏమన్నావ్! చెప్పు– ఎంతెంత పందెం? ఏదైనా సరే చేసి చూపిస్తాను" అన్నాడు సుబ్బా రావు.

"పది రూపాయిలు, సరేనా"

"ఓ.కే. ఏం చెయ్యాలో చెప్పు" అన్నాడు సుబ్బారావు హుషారుగా భుజాలెగరేస్తూ.

"విను. ఎదురుగా ఆగివున్న నెంబర్ నైన్ బస్సులో నీలం చీర అమ్మాయి వుంది చూశావూ– ఆ అమ్మాయి బుగ్గమీద చిటికేసి చెయ్యి పట్టుకోవాలి" అన్నాను.

"ఓ అలాగే !"అన్నాడు సుబ్బారావు.

ఇంతలో బస్సు కదిలి మెల్లగా మా బస్సు దగ్గరకు వచ్చేసింది. చటుక్కున సుబ్బారావు చెయ్యి బయటకు పెట్టి "హల్లో సావిత్రీ బాగు న్నావా?" అని ఆమె బుగ్గమీద చిటికేసి చెయ్యి పట్టుకున్నాడు.

### పందెం

ఒక్క క్షణం ఆమెకేమీ అర్థం కాలేదు. వెంటనే వాడి చెయ్యి విదిల్చికొట్టింది. బస్సు స్పీడందుకొని ముందుకు దూసుకుపోయింది. మా బస్సు కూడా బయలుదేరింది.

సుబ్బారావు నావైపు చూసి, "సారీ! ఎంత పొరపాటు జరిగింది– మా సావిత్రనుకున్నాను" అన్నాడు చాలా సీరియస్‌గా.

ఆ మాటలకు నాకు నవ్వు వచ్చింది. కాని బలవంతాన ఆపుకున్నాను.

బస్సు దిగగానే "ఏదిరా పది రూపాయిలు" అనడిగాడు.

నేను పర్సులోంచి పది రూపాయిల నోటు అందించాను.

నోటు అందుకోబోయిన సుబ్బారావు గొల్లు మన్నాడు.

"ఏమిట్రా ఏం జరిగింది" అన్నాను నేను కంగారుగా.

"ఉంగరం... ఉంగరం... పోయింది. ఇందాక అమ్మాయి చెయ్యి పట్టుకున్నప్పుడు లాగేసినట్టుంది"అని సుబ్బారావు గొల్లుమన్నాడు.

– డి.వి.వి.సత్యనారాయణ